కాంగ్రెస్‌పై కన్నెర్ర

- సీఎం, డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్ మహిళా లోకం
- ఊరూరా రేవంత్, భట్టి దిష్టిబొమ్మల దహనం
- కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు
- క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్

నాగర్‌కర్నూల్ : కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు ఈడ్చుకెళుతున్న పోలీసులు

కల్వకుర్తి : సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 1 : అసెంబ్లీలో ఆడబిడ్డలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంతోపాటు ఆయా మండలాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నాగర్‌కర్నూల్ ప్రధానకూడలిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకొని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న కార్యకర్తలను పోలీసులు ఈ డ్చుకెళ్లి అరెస్టు చేయడం పలువురు నేతలుమండిపడ్డారు. అసెంబ్లీలో శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలపై ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలుగా దుయ్యబట్టారు. పెద్దెత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా తెలకపల్లి మండల కేంద్రంలో మహిళా ఎమ్మెల్యేలపై అధికారం, అహంకారంతో రేవంత్‌రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబురావు, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, వంశీ, శివ, ముఖేశ్, రామన్‌గౌడ్, సలీమ్, మహేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఆగస్టు 1 : బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలపై సీఎం చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తిమ్మాజిపేటలో బీఆర్ఎస్ నాయకులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలకు వెంటనే క్షమాపణలను చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేసే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకుని బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్ తరలించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, స్వామి, మోహనాచారి, జైపాల్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, ఆగస్టు 1 : అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అంతకుముందు పాలమూరు చౌరస్తాలో ధర్నా నిర్వహించగా పోలీసులు అడ్డుకున్నారు. అక్కడి నుంచి బీఆర్ఎస్ శ్రేణులు కొంచెం ముందుకు వెళ్లి కల్వకుర్తి– మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహ నం చేశారు. మహిళలను అగౌరప రిచే రీతిలో మాట్లాడిన సీ ఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా ని నాదాలు చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, నాయకులు సూర్యప్రకాశ్‌రావు, గోవర్ధన్, గణేశ్, లింగం, కిశోర్, కృష్ణ, సురేశ్, తాహెర్ అలీ, షాహెద్, జంగయ్య, నాగరాజు, రమేశ్, భీముడు, ప్రదీప్, భగత్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, ఆగస్టు 1 : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేను అగౌరవంగా మాట్లాడిన సీ ఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని వెల్దండ బీఆర్ఎస్ నాయకులు చల్లామధుసూదన్‌రెడ్డి, రాచూర్ మాజీ ఎంపీటీ సీ గుత్తివెంకటయ్య, యూత్ మండలాధ్యక్షుడు యాదగిరి డిమాండ్ చేశారు. గురువా రం వెల్దండ మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు పోలె అశోక్, ప్రవీణ్, కొండల్ యాదవ్, జోగు రవికుమార్, శేఖర్, వెంకటేశ్, శ్రీను, మల్లేశ్, గణేశ్ ఉన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట, ఆగస్టు 1 : మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు అచ్చంపేటలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పకుంటే మహిళలు తగినబుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. సీఎం, డిప్యూటీ సీఎంలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్‌మాదిగ, రంగాపూర్ వెంకటయ్య, వంశీనాయక్, సైదులు, సమ్మద్, కర్ణాకర్, పరమేశ్, మల్లేశ్, శివ, అంజి, శ్రీరాములు పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఆగస్టు 1 : మండల కేంద్రం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులను ఎస్సై వీరబాబు తన సిబ్బందితో రోడ్డునై నుంచి ఈడ్చుకుంటూ తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కృష్ణగౌడ్, నాయకులు మ్యాకల శ్రీను, కొమ్ము రాజయ్య, సుదర్శన్, దుబ్బ రవి, సాంబశివుడు, ఎండీ అక్బర్, రమేశ్ పాల్గొన్నారు.

బిజినేపల్లి, తిమ్మాజిపేటలలో..

బిజినేపల్లి/తిమ్మాజిపేట, ఆగస్టు 1 : బిజినేపల్లి, తిమ్మాజిపేట మండల కేంద్రాల్లో గురువారం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బుధవారం అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దహనం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకొని వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు పులేందర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, బాలస్వా మి తిరుపతయ్య, శేఖర్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, అజీమ్, శ్రీశైలం, విష్ణువర్ధన్‌రెడ్డి, పర్వతాలు, బొందయ్య ఉన్నారు.

సీఎం క్షమాపణ చెప్పాలి

కొల్లాపూర్, ఆగస్టు 1: తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం గౌరవం ఉందన్న కనీస సోయి లేకుండా వారిని కించపర్చిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని కొల్లాపూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహం ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టా శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు డీకే కుమార్ మాదిగ, బడ గోపి, రాముడు, ఖాదర్, రాజు, మహేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్ర యాదవ్

తిమ్మాజిపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అచ్చంపేట: సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు

ఊర్కొండ : నిరసన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లిలో నిరసన తెలుపుతున్న నాయకులు

వెల్దండలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

'వంతెన నిర్మిస్తే అభివృద్ధి'

కేఎల్ఐ కాల్వ వద్ద పూజ చేస్తున్న ఎమ్మెల్యే

అమ్రాబాద్, ఆగస్టు 1 : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలను అనుసంధానం చేసే కృష్ణానది పరివాహక ప్రాంతంపై వంతెన నిర్మిస్తే రాకపోకలు పెరిగి అభివృద్ధి జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ వినతి పత్రాన్ని అందజేశారు. అంతకుముందు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శనకు వచ్చిన చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలంగాణ ప్రభుత్వం తరపున ఆంధ్ర సీఎంతో కలిసి కృష్ణమ్మకు పూజలు చేసి జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలు సలహాలతో పలు అభివృద్ధి అంశాలకు సంబంధించిన వినతి పత్రాన్ని ప్రాజెక్టు వద్దే ఆంధ్ర సీఎంకు అందజేశారు. ప్రధానంగా తెలంగాణ ప్రాంతానికి సంబంధించి రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కృష్ణానది పరివాహన ప్రాంతమైన పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో రెండు రాష్ట్రాలను అనుసంధానం చేసే హైలెవెల్ బ్రిడ్జి వంతెనను ఏర్పాటుచేసేందుకు సహకారం అందించాలని తెలిపారు.

త్వరలో భూమి పూజ

బల్మూర్, ఆగస్టు 1 : అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కేంద్రంలో ఉమామహేశ్వర రిజర్వాయర్‌కు అతి త్వరలో సీఎం రేవంత్ రెడ్డిచే భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని గట్టుతుమ్మెన్ సమీపంలో కేఎల్ఐ కాల్వ ద్వారా నీటిని విడుదల చేశారు. అంతకుముందు ఆయన కాలువ వద్ద గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, గిరివర్ధన్‌గౌడ్, అరుణ, కాశన్న యాదవ్, రాంప్రసాద్, నారాయణ, శ్రీపతిరావు, సుధాకర్ గౌడ్, తిరుపతి రావు, మధుగౌడ్, ఆంజనేయులు, శ్రావణ్, అనిల్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెంచుల సమస్యలు పరిష్కరించాలి

అమ్రాబాద్, ఆగస్టు 1 : చెంచుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదివాసి చెంచు పెద్దలు కోరారు. గురువారం నల్లమల లోతట్టు ప్రాంతంలో ఉన్న ఆదివాసీ చెంచు గిరిజనులు వారి సమస్యల సాధనకు మండలంలోని మన్ననూర్ ఐటిడిఏ నుంచి చలో అసెంబ్లీ వరకు పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. చెంచులు చేపట్టిన ఈ పాదయాత్రను భగ్నం చేసేందుకు పోలీసులు అమ్రాబాద్, పదర మండలంలోని చెంచు పెద్దలను ముందస్తుగా అరెస్టులు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ జీవన విధానంలో ఆర్థిక విధానంలో ఎలాంటి మార్పులు సంతరించుకోలేదని, మా హక్కులు, సమస్యల కోసం మూడు దశాబ్దాలకు పైగా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రలు అందోళనలు జరుగుతున్న తమను పట్టించుకునే నాదుడే లేరని వారు తెలిపారు. ఉమ్మడి అమ్రాబాద్ మండలం, కొల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివాసీ గిరిజన చెంచులు మైదాన నల్లమల లోతట్టు ప్రాంతంలో దాదాపుగా పదివేల పైగా జనాభా ఉందని వారి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏ పూర్తిగా నిర్వీర్యం దశలో ఉందని ఐఏఎస్ స్థాయి అధికారిని పీవోగా నియమించకపోవడం, చర్చల కోసం ఏర్పాట్లు చేయకపోవడం, కనీస అవసరాలైన తాగునీరు, కూడు, గూడు ఇతర వైద్య విద్య సౌకర్యాలు పైర్తిగా అందకపోవడంతో దాదాపు 17 డిమాండ్లతో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. సమస్యల పరిష్కరానికి వెళ్లే తమను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆవేదన వ్యక్తం చెందారు. కార్యక్రమంలో చెంచులు ఉన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం' విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 1: జిల్లాలోని ప్రతి పల్లె, పట్టణం 'స్వచ్ఛదనం–పచ్చదనం'తో ఉండాలని, అందుకు కలెక్టర్లు పూర్తి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి దిశానిర్దేశం చేశారు. గురువారం సాయంత్రం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా అధికారులు హాజరయ్యారు. గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రదత, పచ్చదనాన్ని నిర్ధారించడం ద్వారా రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. మొక్కల పెంపకాన్ని గృహస్థాయి, సమాజస్థాయిలో చేపట్టేందుకు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంతోష్ అధికారులతో మాట్లాడుతూ 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమంపై ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసి యువకులకు, మహిళా సంఘాలను, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను భాగస్వామ్యం చేసి ఐదు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ సంతోష్

సింగొటం పాఠశాల తనిఖీ

కొల్లాపూర్, ఆగస్టు 1 : మండలం సింగోటం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం కలెక్టర్ సంతోష్ తనిఖీ చేశారు. 'ఆకలిగా ఉంది అన్నం పెట్టండి అనే కథనం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైనది. దీంతో స్పందించిన ప్రభుత్వం బు ధవారం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. గురువారం కలెక్టర్ బాదావత్ సంతోష్ పాఠశాలను తనిఖీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంతకు ముందు పాఠశాల రికార్డులను పరిశీలించడంతోపాటు మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ఎందుకు పెట్టలేదని విషయం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ బాగా చదువుకోవాలని పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం సింగోటం గ్రామంలోని లక్ష్మీ నర్సింహా స్వామిని ఆలయాన్ని కలెక్టర్ సంతోష్ దర్శించుకున్నారు.అనంతరం శ్రీవారి సముద్రాన్ని పరిశీలించి శ్రీవారి సముద్ర సామర్థ్యాన్ని ఎన్ని గ్రామాలకు సాగు నీరు అందుతోందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో నాగరాజు, తాసీల్దార్ విష్ణువర్ధన్ రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

తిమ్మాజిపేట/కల్వకుర్తి రూరల్/లింగాల/వంగూరు/చారకొండ, ఆగస్టు 1 : తిమ్మాజిపేట మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాలవారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 8వ తేదీ వరకు ప్రతి కేంద్రంలో పలు రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మొదటి రోజు అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశాలను నిర్వహించి తల్లిపాల విశిష్టతను వివరించారు. నేరళ్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్ బాలమణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. పుట్టిన నవజాత శిశువుకు గంటలోపు తల్లిపాలను అందించాలని తల్లిపాల ద్వారా శిశువుకు రోగ నిర్ధారణ శక్తి లభిస్తుందని కల్వకుర్తి ఐసీడీఎస్ సీడీపీవో వెంకటమ్మ అన్నారు. గురువారం కల్వకుర్తి మండలంలో మార్చాల అంగన్‌వాడీ రెండో సెంటర్‌లో, కల్వకుర్తి పట్టణంలోని వడ్డెరబస్తీ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ పద్మావతి తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. లింగాల మండలం రాయవరంలో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లి ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అలాగే వంగూరు మండలం వెలుమలపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చారకొండ ఐసీడీఎస్ సూపర్ వైజర్ రశీదున్నిసాబేగం అన్నారు. గురువారం చారకొండలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించి గర్భిణులు, బాలింతలకు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

- ఎమ్మార్పీఎస్ నేతల సంబురాలు

అచ్చంపేట, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గురువారం సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంపై అచ్చంపేటలో ఎమ్మార్పీఎస్ నేతలు సంబురాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కల్చి సంబురాలు నిర్వహించారు. వర్గీకరణ కోసం దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాది మస్తాన్, కాశీం, శంకర్‌మాదిగ, రంగాపూర్ వెంకటయ్య, శ్రీరాములు, సాంబయ్య, కౌన్సిలర్ శివ, రమేశ్, తిరుపతయ్య, విజయ్‌కుమార్, రాజశేఖర్, శ్రీశైలం, జగదీశ్, బుద్దులమల్లయ్య పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని మాదిగ జేఏసీ జిల్లా నాయకుడు పోలె రాజు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా మాదిగలకు సామాజిక న్యాయం జరిగిందన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టులో తీర్పు సానుకూలంగా వచ్చిన సందర్భంగా మండలంలోని దోమలపెంటలో ఎస్సీ మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ తిమ్మన్న, హనుమంతు, కొండయ్య, గురువయ్య, సునీల్, రాజు ఉన్నారు.

బల్మూర్‌లో..

బల్మూర్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షించదగ్గ విషయమని దండోరా నాయకులు ప్రియాంక, గణేశ్, కృష్ణయ్య, బాలయ్య, జగదీశ్, పవన్, ఎర్రయ్య అనందం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ చాలా సంవత్సరాల నుంచి వర్గీకరణపై పోరాటం చేయడంతోనే కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. వర్గీకరణ కోసం కృషి చేసిన పీఎం నరేంద్రమోదీకి అన్ని రాజకీయ పార్టీల నాయకులకు వారు అభినందనలు తెలిపారు.

అచ్చంపేటలో సంబురాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

లింగాలలో..

లింగాల, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు సనుకూలంగా తీర్పు ఇవ్వడంతో గురువారం ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బంగారయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

నిందితులను అరెస్టు చేయాలని రాస్తారోకో

- సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపిన బాధితుడు

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 1: ఏడాది కావస్తున్నా తన అన్నను హత్య చేసిన నిందితులను అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం బాధితులు పెద్దకొత్తపల్లిలో ఆందోళన చేపట్టారు. మండలంలోని దేదినేనిపల్లికి చెందిన బోడ కాశన్న గతేడాది ఆగస్టు 1వ తేదీన హత్యకు గురికాగా, నేటికి ఏడాది కావస్తున్నా నిందితులను అరెస్టు చేయడం లేదని నిరసిస్తూ తమ్ముడు శివ, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణలతోపాటు మరికొంతమందితో కలిసి పెద్దకొత్తపల్లి కూడలిలో గురువారం ధర్నా నిర్వహించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై సతీశ్ ప్రయాణికులకు అంతరాయం కలిగించొద్దని, రాస్తారోకో విరమించాలని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో శివ స్టేషన్ ఆవరణలోని బీఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. హంతకులను అరెస్టు చేసేవరకు టవర్ దిగనని మొండికేయడంతో ఎస్సై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో సీఐ మహేశ్, డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ బాధితుడితో ఫోన్‌లో మాట్లాడి కోర్టు నుంచి ఆదేశాలు రాగానే అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడంతో శివ టవర్ దిగాడు.

సెల్ టవర్ ఎక్కిన వ్యక్తిపై కేసు నమోదు

మండలంలోని దేవునితిర్మలాపూర్ గ్రామానికి చెందిన శివకాశి తనఅన్న కాశన్నను హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఉన్న సెల్ టవర్‌పైకి ఎక్కి పోలీసులను బెదిరింపులకు పాల్పడడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

25 లీటర్ల సారా స్వాధీనం

- 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- నలుగురిపై కేసులు నమోదు

కల్వకుర్తి, ఆగస్టు 1 : కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ బృందం కల్వకుర్తి మండలంలో గురువారం రూట్‌వాచ్, దాడులు నిర్వహించారు. రూట్‌వాచ్‌లో భాగంగా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామం నుంచి కల్వకుర్తి పట్టణానికి బైక్‌పై తరలిస్తున్న 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనాన్ని అదుపుతోకి తీసుకుని సారా తరలిస్తున్న రూప్‌సింగ్‌ను అరెస్ట్ చేశారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణం, తర్నికల్ తండా, జీడిపల్లి తండాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసులు నమోదు చేసి రమావత్ కోమటి అనే మహిళను అరెస్ట్ చేశారు.

దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శారధ, డీటీఎఫ్ సీఐ అరుణ, సిబ్బంది మహేశ్, రగు, నార్య, మాధవి, తిరుపతిరెడ్డి, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థికి అరేనా ఫైడ్ మాస్టర్ బిరుదు

జగదీశ్‌నాయక్

లింగాల, ఆగస్టు 1 : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న జగదీశ్‌నాయక్‌కు ఇంటర్నేషనల్‌లో అరేనా ఫైడ్ మాస్టర్ బిరుదు వచ్చినట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి గురువారం తెలిపారు. ఈనెల 8వ తేదీన రష్యాలో నిర్వహించే ఇంటర్నేషనల్ చెస్ క్రీడల్లో దేశం తరపున పాల్గొంటారన్నారు. కళాశాల యాజమాన్యం, హర్షం వ్యక్తం చేశారు.

వెంచర్‌లో కంచే ఏర్పాటు

కల్వకుర్తి, ఆగస్టు 1 : కల్వకుర్తి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో మున్సిపాలిటీకి కేటాయించిన 10శాతం భూమి అన్యాక్రాంతం కాకుండా గురువారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కంచె ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

మహదేవునిపేటలో చోరీ

బిజినేపల్లి, ఆగస్టు 1 : మండలంలోని మహదేవునిపేట గ్రామానికి చెందిన స్వామి తనకు ఉన్న మణికంఠ బైక్‌పాయింట్ దుకాణంలో గుర్తు తెలియని దుండగులు దాదాపు రూ.15వేలు విలువగల వస్తువులు చోరీకి పాల్పడినట్లు బాధితుడు తెలిపారు.

వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు

కల్వకుర్తి, ఆగస్టు 1 : జిల్లా వ్య